హైదరాబాద్ వార్త

బడ్జెట్‌పై ఎవరేమన్నారు!

బడ్జెట్ ఆశలు, ఆశయాలను నెరవేర్చేదిగా ఉంది
డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తెలంగాణ బడ్జెట్ ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చేదిగా ఉందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం రూ. 2.90, 396 కోట్లను కెటాయించడం సంతోషకరం అన్నారు. నగర ప్రజల కోసం మెట్రోను విమానాశ్రయానికి అనెక్టివిటి కోసం రూ. 1500 కోట్లను కెటాయించడం, నగరంలో మౌలిక వసతుల కల్పనకు, ఐటీ, పరిశ్రమల స్థాపనలకు రూ.4037 నిధులు కెటాయించడం మంచి పరిణామం అన్నారు. ఫైఓవర్లు, ఆర్‌యూబీల నిర్మాణం, పింఛన్లకు, కల్యాణలక్ష్మి, షాధి ముభారక్, ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేయడాన్ని ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. రైతన్నలు, నేతన్నలు, గీతన్నలు, విధ్యార్థులు, యువత, మహిళలు, దివ్యాంగులతో పాటు అన్నివర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందన్నారు.

ఎన్నికల సంవత్సరం కావడంతోనే బడ్జెట్‌లో భారీగా నిధుల కెటాయింపులు : సామాజిక శాస్త్రవేత్త డా. మోహన్‌రావు

ఊహించిన విధంగానే ఆర్థిక మంత్రి హరీష్‌రావు ఎన్నిల సంవత్సరం కావడంతో సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో ప్రాదాన్యత నిచ్చారని సామాజిక శాస్త్రవేత్త డా. మోహన్‌రావు పేర్కొన్నారు. శాసనసభ్యుల నియోజకవర్గాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం సకాలత్మక నిర్ణయం, అయితే ఈ నిధులు ప్రతిపక్షాలకు చెందిన శాసన సభ్యుల నియోజకవర్గాలకు కూడ అందేలా చూడాలి, ఇళ్ల స్థలాలు ఉన్న వారికి రూ. 3లక్షలు ఇవ్వడం మంచిదే అన్నారు. రైతులు రుణ మాఫి చేస్తామని ప్రకటించడం మంచి విషయం అన్నారు. బడ్జెట్‌లో నిరు ద్యోగ భృతి గురించి ప్రస్థావన లేకపోవడం యువతను నిరుస్తాహపరుస్తోం దన్నారు.

బీసీలకు నిధులు కేటాయించని బడ్జెట్ : ప్రొ గాలివినోద్‌కుమార్

52 శాతం జనాబా ఉన్న బీసీలకు కేవలం రూ.6వేల కోట్లు కేటాయించడం ఎక్కడ సరిపోదు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం సముచిత స్థానం ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యే క పథకాలను ఏమి ప్రవేశపెట్టలేదు. విధ్యారంగాన్ని నిర్లక్ష్యం చేసేదిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని ప్రొ.గాలి వినోద్ కుమార్ పేర్కొన్నారు. విధ్యపై కెటాయిపులె క్కడ అన్నారు. యూనివర్సిటీలకు నిధులు కెటా యించక పోవడం దారుణం అన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఎక్కడ అని ప్రొ.గాలి ప్రశ్నించారు. ఉన్నత విధ్యకు కనీసం 10శాతం నిధులను కెటాయించాలని ప్రొ.గాలి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్ మాదిరిగా ఉందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించేదిగా బడ్జెట్ ఉందన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సముచిత ప్రాధాన్యత
కాటేదన్ పారిశ్రామిక అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజేష్ కుమార్ అగర్వాల్

బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం లభించిందని కాటేదన్ పారిశ్రామిక అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజేష్ కుమార్ అగర్వాల్ తెలిపారు. విద్య,వైద్య ఆరోగ్య,నీటి పారుదల,రైతాంగం, వ్యవసాయం, ఇతర రంగాలకు కూడ బడ్జెట్‌లో పెద్ద పీట వేశారని ఆయన తెలియజేశారు.సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించి నందుకు రాజేష్ కుమార్ అగర్వాల్ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల కలలు నిజం చేసే బడ్జెట్
తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కలలు సాకారం చేసే విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని పాతబస్తీ ఘాన్సీ బజార్‌కు చెందిన తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ అన్నారు. విద్య, వైద్య, కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్, రెవెన్యూతో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు బడ్జెట్‌లో సముచిత స్థానం కల్పించినందుకు ఆయన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు తీవ్రంగా అన్యాయం : ఎఐవైఎఫ్

రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ యువతకు తీవ్రంగా అన్యాయం చేసిందని ఎఐవైఎఫ్ ఆరోపించింది. ఎనోన ఆకాంక్షలతో ఎదురుచూస్తున్న యువతకు నిరాశే మిగిల్చిందని ఈ బడ్జెట్ నిరాశనక బడ్జెట్ అని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలిఉల్లాఖాద్రి, కె.ధర్మేంద్ర చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల ముసాయిదాలో నిరుద్యోగులకు ఉపాధి పోందేవరకు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన 8 సంవత్సరాలు గడుసు న్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారన్నారు.

బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేసిన లోక్‌దళ్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీషరావు సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు అమోదయోగ్యంగా ఉందని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా మంత్రి బడ్జెట్ రూపకల్పన చేశారని విద్య, వైద్యం, సాగునీరు రంగాలకు అధిక నిధుల కేటాయించిన ప్రజా ప్రభుత్వమని మరోకసారి హరీష్‌రావు రుజువుచేశారని కొనియాడారు. గతంలో ఎన్నడు లేని విధంగా చివరికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా మూడు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించలేదని ఆ ఘనత హరీష్‌రావుకే దక్కిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల అశలు నేరవేర్చేలా ఉందన్నారు.

అభాగ్యులకు సేవలందిస్తున్న గట్టు గిరికి అవార్డు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: గత ఐదు సంవత్సరాలుగా మతిస్థిమితం లేని మానసిక వికలాంగులను ఆదరిస్తూ ఆశ్రమంలో చేర్పించి సేవలందిస్తున్న నాదర్‌గుల్ మాతృ దేవోభవ అనాథాశ్రమ నిర్వాహకుడు డాక్టర్ గట్టు గిరికి పద్మ సేవా అవార్డు లభించింది.

కంటోన్మెంట్ బోర్డు మెంబర్ పదవి మరో 6 నెలలు పొడిగింపు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్‌గా కొనసాగుతున్న జె.రామక్రిష్ణ పదవి కాలం మరో 6 నెలలు పొడగించినట్లు రక్షణ శాఖ జాయింట్ సె క్రటరీ రాఖేష్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 10వ తేదీకి బోర్డు మెంబర్ పదవి కాలం ముగుస్తుండగా పదవి కాలానికి నాలుగు రోజుల ముందే మరో 6 నెలల పొడగించినట్లు రక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. దేశంలోని 56 కంటోన్మెంట్ బోర్డులకు ఇంతకు ముందు నామినేటెడ్ మెంబర్‌గా కొనసాగుతున్న వారికి మరో 6 నెలల పొడగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

నగరానికి కేటాయింపులు అంతంతే..

జలమండలికి రూ.1960.70కోట్లు
మెట్రోరైల్ ప్రాజెక్టుకు రూ.1500కోట్లు
మూసి రివర్ ఫ్రంట్‌కి రూ.200కోట్లు
జిహెచ్‌ఎంసికి అంతంత మాత్రమే

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : హైదరాబాద్ నగరానికి ఈ సారి బడ్జెట్‌లో అంతంత మాత్రంగానే కేటాయింపులు జరిగాయి. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్న ప్రభుత్వ ఆ దిశగా భారీగా నిధులను కేటాయించలేదు. జలమండలి, మెట్రో రైల్ మినహాయించి జిహెచ్ ఎంసి నిధులను కేటాయింపులు చేయలేదు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం రూ.1500కోట్లు కేటాయింపులు చేసింది. అయితే ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ కోసం రూ.500కోట్లు, పాతబస్తీ మెట్రో కనెక్టివిటీ కోసం రూ.500కోట్లు కేటాయింపులు చేసింది. మూసి రివర్ ఫ్రంట్ కోసం రూ.200కోట్లు కేటాయింపులు చేసింది. నగరంలో మెరుగైన రహదారుల నిర్మాణం కోసం ఎన్ఆర్‌డిపి పనులను చేపడుతున్నారు. అయితే ఈ ఎన్ఆర్‌డిపి కోసం భారీగా నిధులను కేటాయించలేదు. జలమండలికి ఉచిత నీటి పథకానికి సంబందించి రూ.300కోట్లు, లోన్లు, ఇతరాలకు సంబంధించి మొత్తం మీద రూ.జలమండలికి రూ.1960.70 కోట్లను కేటాయింపులు చేసింది. ఇందులో సుంకిశాల ప్రాజెక్టు కోసం రూ.725 కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.300 కోట్లు, లోన్ల కోసం రూ.635కోట్లను కేటా యింపులు చేసింది. కాగా జిహెచ్‌ఎంసి వృత్తి పున్ను రూ.10 కోట్లను కేటాయింపులు చేసింది. ఇక హెచ్‌ఎండిఎకి మాత్రం నిధులను కేటాయింపులు చేయలేదు. ప్రధానంగా జలమండలి ఉచిత నీటి సరఫరాకు సంబంధించి నిధులను కేటాయింపులు జరిగాయి. మూసి రివర్ ఫ్రంట్ రూ.200కోట్ల అభివృద్ధి ఎలా సాధ్యం అన్నది తేలడం లేదు. అదేవిధంగా మెట్రో రైలుకు సంబంధించి ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ, పాత బస్తీకి సంబంధించి నిధులను ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నార్థకంగా మారింది.

అనంతగిరి శివాలయంలో శివరాత్రి మహోత్సవాలు

కార్యక్రమంలో పాల్గొన్న మందిరం కమిటి ప్రతినిధులు

చార్మినార్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : అత్తాపూర్‌లోని రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత వైభవంగా శ్రీ మహా శివరాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నామని మందిరం కమిటి ప్రతినిధులు తెలిపారు.సోమవారం జరిగిన కార్యక్రమంలో శివరాత్రికి సంబంధించిన గోడ పత్రికలను వారు విడుదల చేశారు.18వ తేదీన జరగనున్న శివరాత్రి సందర్భంగా ఉద యం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కాశీ లింగాలకు అభిషేకాలు,పూజలు జరుగుతాయని వారు తెలిపారు.

ధోభీఘాట్ బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని ధోభీఘాట్ బస్తీలో అశోక్‌నగర్ నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణంలో దెబ్బతిన్న సీవరేజ్ పైప్‌లైన్‌ను పునరుద్ధరించి కొత్తపైప్‌లైన్ ఏర్పాటు చేయాలని బస్తీవాసులు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. సోమవారం కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్యామ్‌సుందర్, సిబ్బంది, నగర బిజెపి ఎ.వినయ్ కుమార్‌తో కలిసి సమావేశం జరిగింది. కార్పొరేటర్ బస్తీవాసుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు చేసిన అభ్యర్థల మేరకు దోభీఘాట్‌కు ఇబ్బందికలగకుండా చర్యలు తీసుకుంటామని, మరమ్మత్తు పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. బస్తీలో షాబాద్‌ఫ్లోరింగ్ సమస్యకు జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులతో చర్చించి ఫ్లోరింగ్ చేయిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ఖచ్చామోరీ నాలాలైన్‌ను క్లియర్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, రెహ్మాత్ ఆలీ, బస్తీవాసులు మల్లికార్జున్, రమేశ్, ముత్యాలు, జిలానీ, బాలయ్య, అభిలాష్, లక్ష్మీవరమ్మ, శోభ, లలితమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'అనంత' భరతనాట్య ప్రదర్శన

కళాకారులను అభినందించి ఆశీర్వదించిన మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, డా. వి.శ్రీనివాస్‌గౌడ్

'అనంత' భరతనాట్య ప్రదర్శనలో ఒక దృశ్యం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ సమయ సెంటర్ ఫర్ పర్ఫామింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ డైరెక్టర్, వ్యవస్థాపకురాలు భరతనాట్య గురువు రాధిక కొప్పల శిష్యబృందంచే అనంత శీర్షికన భరతనాట్య ప్రదర్శనలు అత్యంత అద్భుతంగా జరిగి ఆహూతులను అలరించి మంత్రముగ్ధులను చేశాయి. కళాకారులు ముందుగా చక్రవాకం రాగంలో పుష్పాంజలి అంశంతో ప్రదర్శనను ప్రారంభించి, చక్రవాకరాగంలో గణేష కీర్తి; కళ్యాణిరాగంలో జతిస్వరం; రీతిగౌళరాగంలో వర్ణం; కురుంజి రాగంలో కీర్తనం; రాగమాలి కరాగంలో గోవర్ధనగిరి; నాటరాగంలో తిల్లానా తదితర అంశాలను శృతి లయబద్ధంగా, అద్భుత హావభావాలు, ముఖకవళి కలతో నృత్యాభినయంతో నేత్రపర్వం కావించారు. గురువు రాధిక కొప్పల నట్టువాంగం, డి.మృధురవళి గాత్రం, కె.శ్రీనివాస్ మృదంగం, కె.చంద్రరావు వయోలిన్, కె.ఉమావెంకటేశ్వర్లు వేణు వు, డా. ఆర్.శ్రీకాంత్ తబలతో వాద్యసహకారం అందించి ప్రదర్శ నను మరింత రక్తికట్టించారు. ఈ సందర్భంగా జరిగిన సభాకార్య క్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ తదితర ప్రముఖులు విచ్చేసిన భారతనాట్య ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులను, సంస్థ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్, నాట్యగురువు కె.రాధికలను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

మూసీ కంపు తొలగేనా?

బడ్జెట్లో మూసీ అభివృద్ధి కోసం రూ.200 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : రాజధానిలో నార్సింగి నుంచి నాగోలు వరకు 25 కి.మీ పొడవున ఉన్న మూసీ నది అభివృద్ధికి 13,400 కోట్లమేర వ్యయం అవుతుందని నిపుణులు అంచనా వేశారు. నదికి రెండువైపులా 3 నుండి 4 లైన్ల రోడ్లను వేయడంతో పాటు చుక్క మురుగు నీరు చేరకుండా చూడాలని నిర్ణయించారు. గత ఏడాది జూన్‌లో ఈ పనులు మొదటి పెట్టి ఈ ఏడాది జూన్ నాటికి సగంమేర పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నేపథ్యంలో ఈసారి బడ్జెట్లో ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం రూ.200 కోట్లు కేటాయించారు. ఈ నిధులు ఎంతవరకు సరిపడతాయనే విషయం చర్చానీయాశం అయింది.

అయితే మూసీ అభివృద్ధికి అవరోదాలుగా ఉన్న చిక్కుముడులపై ప్రభుత్వం దృష్టి సారించింది. మూసీకి ఇరువైపులా 25 కి.మీ పొడవునా అనేక అక్రమణలున్నాయి. కొన్ని చోట్ల నదినీ ఆక్రమించారు. అధికారులు నిర్వహించిన సర్వే ప్రకారం..మొత్తం మీద 8475 అక్రమణలుంటాయని గుర్తించారు. ఇందులో నది గర్భంలో 1585, బఫర్ జోన్‌లో 6890 అక్రమణలు గుర్తించారు. ఈ అక్రమణలపై ఏం చేయాలన్న దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మూసీ నదిలో 1952 నుంచి రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తే 970 ఎకరాల పట్టా భామిగా ఉందని తేల్చారు. నీటి ప్రవాహం మధ్యలోనే ఈ భూమి ఉంది కాబట్టి రికార్డులు మార్చాలా..లేక యజమానులకు నష్టపరిహారం ఇవ్వాలా అనే దానిపై నివేదిక రూపొందించి సిఎంకు పంపించనున్నారు. నదిపై 14 చోట్ల వంతెనల నిర్మాణాలు,నగరంలో నదికి రెండువైపులా మైసూర్ బ్రుందావన్ గార్డెన్ తరహాలో పది పన్నెండు చోట్ల పార్కులను ఏర్పాటు చేయాలని మంత్రి కెటిఆర్ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. మురుగునీరు నదిలోకి రాకుండా పది చోట్ల మురుగు శుద్ది కేంద్రాల ఏర్పాటు పనులను వేగవంతం చేయనున్నారు. గతంలో సీఎం ప్రకటించిన విధంగా అవసరమైనప్పుడు జంటజలాశయాల నుంచి మూసీ నదిలోకి నీటిని వదిలేలా ప్రణాళికను రూపొందిస్తున్నారు.

మూసీ ప్రస్తుత దుస్థితి ఇదీ.. వికారాబాద్ జిల్లా అనంతగిరి మూసీ జన్మస్థానం. అక్కడి నుంచి సుమారు 90 కి.మీ మేర ప్రవహించి ఈ నది బాపూఘాట్ వద్ద హైదరాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తోంది. అక్కడి నుంచి నగర శివార్లలోని ప్రతాపసింగారం వరకు సుమారు 44 కి.మీ మార్గంలో ప్రవేశిస్తోంది. నిత్యం గృహ, వాణిజ్య, పారిశ్రామిక వాడల నుంచి 1400 మిలియన్ లీటర్ల మురుగునీరు నిత్యం ఈ నదిలోకి ప్రవేశిస్తోంది. ప్రధానంగా జీడిమెట్ల, బాలానగర, సనత్‌నగర్ ప్రాంతాల నుంచి వచ్చి చేరుతోన్న పారిశ్రామిక వ్యర్థ జలాల చేరికతో ఈ నదిలో రసాయన కాలుష్యం పెరుగుతోంది. కాగా మూసీలోకి చేరుతున్న వ్యర్థజలాల్లో జలమండలి నాగోల్, నల్లచెరువు, అత్తాపూర్, అంబర్‌పేట మురుగు శుద్ధి కేంద్రాల్లో 700 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధిచేసి ఈ నదిలోకి వదిలిపెడుతోంది. ఇందుకోసం ఏటా సుమారు 10 కోట్లు వెచ్చిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నది జాతీయ స్థాయిలో కాలుష్యకారక నదుల్లో మూసీనది నాలుగో స్థానంలో నిలవడం ఈనది దుస్థితికి అద్దం పడుతోంది.

మూసీ కాలుష్యంతో దుష్ఫలితాలివే.. ఆక్సిజన్ స్థాయి తగ్గడంతో పరివాహక ప్రాంతాల్లో చేపలు, వృక్ష, జంతు ప్లవకాలు చనిపోతున్నాయి. పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుంది. జీవావరణ సమతౌల్యం దెబ్బతింటుంది. పశువులు దాహార్తి తీరుచకునే పరిస్థితి లేదు. తీర్చుకున్నా తరచూ మృత్యువాత పడుతున్నాయి. పరివాహ ప్రాంతాల్లో సాగుచేస్తున్న గడ్డితిన్న పశువుల పాలల్లో కాలుష్య కారకాలు చేరడంతో ఇవి అనివార్యంగా మానవ దేహంలోకి ప్రవేశిస్తున్నాయి. పలు జీర్ణకోశ వ్యాధులకు కారణమౌతున్నాయి. మూసీ పరివాహక ప్రాంతాల్లో భూగర్భజలాలు కలుషితమయ్యాయి. ఈ నీటిని సేవించిన వారు నిమోనియా, టైఫాయిడ్, కామెర్లు, విరేచనాలు, కోరింత దగ్గు, పోలియో వంటి వ్యాధులతో అవస్థలు పడుతున్నారు. ఈ నీటిని నిల్వ చేయలేము. నిల్వచేస్తే తెల్లటి పెచ్చులు ఏర్పడతాయి. నీటిలోని జీవకణాలు చనిపోతాయి. పలు జీవుల మనుగడ ప్రశ్నార్థకమౌతుంది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నాచారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు ఘటనలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్ కథనం ప్రకారం. నాచారంకు చెందిన ఉపేందర్ భార్య తుంగ మానస అలియాస్ రజిత(40) భర్త చనిపోవడంతో కూలి పనిచేసుకుంటూ తన ఇద్దరి పిల్లలను చదివిస్తూ తల్లివద్దనే ఉంటుంది. ఇదిలా ఉండగా భూవనగిరి హాస్టల్లో ఉండే తన పిల్లలను చూచేందుకు సోమవారం ఉదయం నడుచుకుంటూ నాచారం చౌరస్తా వద్ద వెల్లుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ ఆమెను ఢికొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసి ఆమె మృతికి కారణమైన డ్రైవర్ టిప్పర్‌ను వదిలి పారిపోయాడు. మృతురాలి సోదరుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో.. బీహార్ రాష్ట్రానికి చెందిన ఇషాక్ (19) మల్లాపూర్‌లో పంక్చర్ షాప్‌లో పనిచేస్తున్నాడు. తనతో పాటు పనిచేసే ఎండీ సర్‌ఫిద్దీన్ (20) లు కలిసి ఆదివారం రాత్రి 10.15 సమయంలో బైకుపై ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద ఉన్న పంక్చర్ షాప్‌కు వెళ్లుతున్నారు. భారత్ పెట్రోల్ ట్యాంక్ డ్రైవర్ నిర్లక్ష్యంగా లారీని రోడ్డుపై పార్కు చేశాడు. ఈ లారిని వెనుక నుంచి వారు ఢీకొనడంతో ఎండి ఇషాక్ తలకు తీవ్రగాయాలయ్యాయి. అతనిని గాంధీకి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వెనుక వైపు కూర్చున్న సర్‌ఫిద్దీన్‌కు స్వల్పగాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికలు విద్యాపరంగా అభివృద్ధి చెందాలి : గద్దర్

ప్రజా గాయకుడు గద్దర్‌ను సన్మానిస్తున్న మారేడ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న బాలికలు, విద్యాపరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రజా గాయకుడు గద్దర్, ప్రముఖ వ్యాపారవేత్తలు డాక్టర్ తాటికొండ పట్టాబి, డాక్టర్ రాంమో హన్‌రావ్‌లు త్రెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం ప్రెషర్స్‌డే వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అరగోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురిని అలరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పాఠశాల విద్యార్థులం దరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

అంగన్‌వాడీ టీచర్ల చలో అసెంబ్లీ ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు

అంగన్‌వాడీలను అరెస్టు చేస్తున్న పోలీసులు

సైఫాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: తమ డిమాండ్ల సాధన కోసం సోమవారం ఎఐటియుసి కార్యాలయం నుంచి 'చలో అసెంబ్లీ ప్రదర్శన'కు వెళుతున్న ఆనేక మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. వారిని ప్రదర్శనకు వెళ్ళనీయకుండా పోలీసులు అడ్డుకుని దొరికినవారిని దొరికనట్లుగా అరెస్టు చేశారు. ఈ అరెస్టులు ఆదివారం రాత్రినుంచి ప్రారంభమైనాయి. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఇచ్చిన చలో అసెంబ్లీ ప్రదర్శన పిలుపు మేరకు సోమవారం వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది అగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎఐటియుసి కార్యాలయం నుంచి అసెంబ్లీ వైపుకు ప్రదర్శనగా వెళుతున్నవారని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు టీచర్స్, హెల్పర్స్ మధ్య వాగ్వివాదం, తోక్కిసలాట జరిగింది. పోలీసులు అంగన్‌వాడీ టీచర్లను, హెల్పర్స్‌ను మహిళలని చూడకుండా ఈడ్చుకొచ్చి పోలీస్‌వ్యాన్‌లో పడేశారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఐసిడిఎస్ శాఖలో అంగన్‌వాడీ టీచర్స్‌గా, హెల్పర్స్‌గా, మీని టీచర్స్‌గా పనిచేస్తున్నా నేటి వరకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, చాలీచాలని వేతనాలతో చెల్లించి ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అససియేషన్ గౌరవ అధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయీశ్వరి, నందూరి కరుణ కుమారి, ఉప ప్రధాన కార్యదర్శి సీతామహాలక్ష్మీ, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, నరాటి ప్రసాద్, ఎస్.విలాస్, టేకుమల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్-తుర్కయాంజాల్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ పాత గ్రామం నుండి తుర్కయాంజాల్ వరకు రూ.11 కోట్ల నిధులతో ని

క్యాన్సర్ విద్యార్థికి తోటి విద్యార్థుల ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న విద్యార్థులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త : క్యాన్సర్‌తో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం అందించి తమ అభిమానాన్ని ప్రేమను చాటి చెప్పారు. తనతో కలిసి చదువుతున్న తోటి విద్యార్థులు, క్యాన్సర్‌కు మందు లేదు కానీ ఆర్థికంగా ఉన్నవారికి కొన్ని రోజులు చికిత్స ద్వారా బతికించే అవ కాశం ఉంటుందని దీనికి మెరుగైన చికి త్సచేయడం కోసం ఆ క్యాన్సర్ పేషెం ట్‌కు ఆర్థిక సహాయం అవసరం ఎంతైనా ఉంటుంది. కూకట్‌పల్లి డివిజన్ దీనబంధుకాలనీకి చెందిన గ్లోబల్ మోడల్ హైస్కూల్లో యూకేజి చదువుతున్న ఆశ్రిత్ అనే ఐదు సంవ్సరాల విద్యార్థి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్లోబల్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ సిహెచ వెంకటస్వామి, ప్రిన్సిపల్ నాగరాజులు ఆ విద్యార్థికి ఆర్థికసాయం చేయాలని విద్యార్థులకు సూచించారు. దీంతో విద్యార్థులు తమతోటి విద్యార్థి మరికొన్ని రోజులు బతకాలని ఆశతో తమవంతు సహాయంగా తలా ఇంత అంటూ ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తోటి విద్యార్థుల ప్రేమాభిమానాలు తోడై ఆశ్రిత్‌కు మరింత ఆయుష్షును ఇవ్వాలని ఆ భగవంతుడిని వేడుకుందాం వీలైతే మనం కూడా మనవంతు సాయం చేద్దామని ముందుకు రావడం హర్షనీయంగా చెప్పవచ్చు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు : ఎమ్మెల్యే సాయన్న

5వ వార్డు వాల్మీకి నగర్‌లో
బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ప్రత్యామ్నాయంగా ఆయా ప్రాంతాల్లో బోర్‌వెల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. సోమవారం 5వ వార్డు వాల్మీకి నగర్‌లో 3.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పవర్‌బోర్‌వెల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయన్న మాట్లాడుతూ వారం రోజుల వ్యవధిలోనే రూ.12 లక్షల వ్యయంతో జిహెచ్‌ఎం సి పరిధిలోని శివాజీ నగర్, 3వ వార్డు ఉత్తరయ్య బస్తీ, 5వ వార్డు వాల్మీకి నగర్‌లలో బోర్‌వెల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. 100 పిట్లలోనే మంచినీరు పుష్కలంగా వచ్చాయన్నారు. కంటోన్మెంట్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మారెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, బిఆర్‌ఎస్ నాయకులు కిరణ్ కుమార్, పెంట శ్రీహరి, ముప్పిడి మధుకర్, భాస్కర్ ముదిరాజ్, మహేశ్, శ్రీనివాస్, అనీల్, భాస్కర్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుసుంను చెల్లించి ఇళ్లను క్రమబద్ధీకరించుకోవాలి
అల్వాల్ తహసీల్దార్ నాగమణి

అల్వాల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ప్రభుత్వ భూములలో సంవత్సరాలు కాలంగా స్థిర నివాసం ఏర్పరుచుకుని జీఓ నెంబరు 59 ద్వారా క్రమబద్ధీకరణ కోసం ధరఖాస్తు చేసుకున్న 72 మందికి ఫీజులు చెల్లించాలని రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేయడం జరిగింది. అల్వాల్ రెవెన్యూ పరిధిలో మొత్తం150 పైగా ధరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నాగమణి తెలిపారు. నోటీసులు జారీ చేసిన వారందరు ఈ ఏడాది మార్చి నెల లోపు సంబంధిత రుసుంను చెల్లించి తమ ఇళ్ళను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన సదావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత అప్పట్లో ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న వారికి క్రమబద్ధీకరణ కోసం అవకాశం కల్పించడం జరిగింది. ప్రజలు నుంచి పెద్దగా స్పందన లేదు. రెండవ పర్యాయం ఆరు నెలలు క్రితం మరోమారు క్రమబద్ధీకరణ కోసం జీఓ నెంబర్లు 58, 59 జారీ చేశారు. 2014 జూన్ 2వ తేదీకి ముందు ఆక్రమణలో ఉండి సరైన ఆదారాలు ఉన్న వాటికి క్రమబద్ధీకరణ చేయడం ఆయా జీఓల సారాంశం. ఎలాంటి వివాదాలు లేని ప్రభుత్వ భూములు పట్టణ భూగరిష్ట పరిమితి చట్టంలోని మిగులు భూములను క్రమబద్ధీకరించడం జరుగుతుంది. 125 గజాలు లోపు స్థలాలను ఆక్రమించుకుని ఇళ్లను నిర్మించుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీరణ చేయడం జరుగుతుంది. 250 చదరపు గజాలులోపు ఆక్రమణ ఉంటే ప్రభుత్వ కనీస ధరలో 50శాతం చెల్లించాల్సి ఉంటుంది. 500 నుంచి 1000 చదరపు గజాలకు ప్రభుత్వ కనీస ధరను పూర్తిగా చెల్లించాలి. ఇంటి నెంబరు పన్ను కరెంట్ బిల్లులు తదితర వాటిని జత చేసిన వారికి జీఓ నెంబరు 59 ప్రకారం క్రమబద్ధీకరణకు అర్హుతగా ప్రభుత్వం స్పష్టం చేసింది. అల్వాల్ తహసీల్ పరిధిలో ఎటువంటి వివాదాలు లేని ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్న వారికి మాత్రమే అధికారులు ఫీజులు చెల్లించాలని నోటీసులు జారీ చేయడం జరిగింది.

మేధాశక్తిని వెలుగుతీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

మధురానగర్ శ్రీనిధి కలాం క్యాంపస్‌లో
వైజ్ఞానిక ప్రదర్శనలో నమూనాలను వివరిస్తున్న చిన్నారులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : చిన్ననాటి నుంచే చదువుతో పాటు వారిలో దాగి ఉన్న మేదా శక్తిని వెలుగుతీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని శ్రీనిధి టెక్నో స్కూల్ కరెస్పాండెంట్ కొల్లి లక్ష్మణ్ అన్నారు. సోమవారం మధురా నగర్‌లోని శ్రీనిధి కళాం క్యాంపస్‌లో 75వ ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా కళాం క్యాంపస్‌లో థింక్ ఫర్ ఇండియా ఫెస్ట్ అనే పేరుతో క్రిసాలిస్‌డేను నిర్వహించారు. ఇందులో భారతదేశం గొప్పతనాన్ని వివరిస్తూ చిన్నారులంతా చక్కటి వివిధ వేషాధారణలతో, వంటకాలు, నృత్యాలు ఆటపాటలతో చూపరులను అలరించారు. ఇందులో భాగంగా సెలబ్రేట్ ఇండియా, ఇన్నోవేషన్స్ ఆఫ్ ఇండియా, లీడ్ ఇండియా ఆక్ట్ ఇండియా, ఫిట్ అండ్ హెల్త్ ఇండియా అనే వాటిని గురించి విశ్లేషించారు. చిన్నారులు వారి మేధా శక్తితో రూపొందించిన పలు నమూనాలు ఎంతగానో అలరించాయి. ఈకార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కొల్లి లక్ష్మణ్, ప్రిన్సిపల్ గీత, వైస్ ప్రిన్సిపల్ విమల, రాజేశ్వరి, అనితా రావత్, కోఆర్డినేటర్ సాయిరాం, ఉపాధ్యాయులు ఆయేషా, జీవత్, సుజాత, శ్రీదేవి, మాధవి, కళ్యాణి, ప్రణీత, శ్రీలత, రాజరాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌వర్క్స్‌లో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచే ప్రక్రియ చివరిదశలో ఉంది
తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: త్వరలోనే వాటర్‌వర్క్స్‌లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచే ప్రక్రియ వేగవంతం అవుతోందని మెట్రోవాటర్ సప్లై సీవరేజ్ బోర్డు ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్, అధ్యక్షుడు పి.నారాయణ అన్నారు. సోమవారం ఇదే విషయంపై రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్, జలమండలి ఎండి దానకిషోర్‌లను కలవడం జరిగిందని, ఇదే విషయాన్ని బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు కేంద్ర కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జీవో 14 ద్వారా ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మెరుగైన వేతనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆర్థిక శాఖలో ప్రస్తుతం ఫైలు ఉందని, బోర్డు నుంచి కార్మికుల అర్హతల వివరాలు పంపించే ప్రక్రియ జరుగుతోందని, అది పూర్తయిన వెంటనే వేతనాలు పెరుగుతాయని, కార్మికులు ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, వాటర్‌బోర్డు ఎండి దాన కిషోర్ సహకారంతో త్వరలో వేతనాలు పెరుగుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, వర్కింగ్‌ప్రెసిడెంట్ వి.సంతోష్, ఉపాధ్యక్షులు బాలసుందర్ రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, వీరస్వామి, ఇబ్రహీం, నాగార్జున, కొండలు, జిట్టా జగన్, సురేశ్ తదితరులుపాల్గొన్నారు.

నేత్రపర్వంగా గణపతి విగ్రహ ప్రతిష్ట

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నులపండువగా సాగింది. వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో కాశీవిశ్వేశ్వర పుణ్యక్షేత్రంలో సంఘం గౌరవ అధ్యక్షుడు పటోళ్ళ సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మడపతి శివ శంకరాచార్యులు, కోల్కుంద బసవరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. అవధూతగిరి మహారాజ్, శ్రీమఠం రాచయ్యస్వామి వేదమంత్రాల మధ్య ఈ కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రామలింగారెడ్డి, దినేష్ పాటిల్, కల్లపల్లి రాచప్ప, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ కాలనీలో రోడ్డు పనులు ప్రారంభం

రోడ్డు పనులపై స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 18వ డివిజన్ శ్రీరేణుకా ఎల్లమ్మ కాలనీలోని రోడ్డు నెంబర్8లో సోమవారం నూతన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, కాలనీవాసులు, వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుధాకర్, ఎన్ఎంసీ ఆర్గనైజర్ సెక్రెటరీ వెంకటేష్, స్థానికులు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను పరామర్శించిన నేతలు

నిజాంపేట్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త: మాజీ మంత్రి బోడ జనార్ధన్, బీజేపి రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌లు సోమ వారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను తన నివాసంలో కలిసి పరామర్శించారు. అనంతరం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తల్లి కౌసల్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 11కేవీ కోకాకోలా, అపర్ణా ఫీడర్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫీడర్ పరిధిలోని ఎన్‌జెఆర్ కన్‌స్ట్రక్షన్, కోకాకోలా చౌరస్తా, కోకాకోల ఇండస్ట్రియల్ అపర్ణా కాలనీలో ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ ఉండదు. అదే విధంగా 11కేవీ ఎస్ఎంఎస్ ఫీడర్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రియల్ ప్రాంతంలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండని విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

మార్కెట్ కమిటీ నియామకంలో మాదిగ ఉపకులాలకు అన్యాయం
ఇటుక శ్రీ కిషన్ మాదిగ

బోయిన్‌పల్లి మార్కెట్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన
తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి యార్డు నూతన కమిటీ నియామకంలో ఎమ్మెల్యే జి.సాయన్న తన అనుచరులకే పట్టం కట్టారని, మాదిగ ఉప కులాల పట్ల ఎమ్మెల్యే సాయన్న వివక్షత చూపారని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ ఆరోపించారు. మార్కెట్ యార్డు నూతన కమిటీ నియామకంలో మాదిగ ఉప కులాలకు అన్యాయం చేశారని డిమాండ్ చేస్తూ సోమవారం మార్కెట్ యార్డు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజిత్ కళ్యాణ్, మంద మధుకర్ మాదిగ, సత్యాగ్రహి, నర్సింహ్మ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ కార్పొరేషన్ కార్మికుడు మృతి

సామయ్యకు నివాళులర్పిస్తున్న చిగిరింత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కామాటి కార్మికుడు దాసరి సామయ్య సోమవారం విధి నిర్వహణలో ఉన్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. చాలా కాలం నుండి పని చేస్తున్న ఆయన మృతి పట్ల కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు దాసరి బాబు తదితరులు విచారం వ్యక్తం చేసి సంతాపం వ్యక్తం చేశారు. కాగా బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మీర్‌పేట్ ఎస్సీ బస్తీకి వచ్చి సామయ్యకు నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

చార్మినార్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల రావు కోరారు. సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 11వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటలు వరు జాబ్‌మేళా జరుగుతుందని, దాదాపు 108 కంపెనీలకు చెందిన 10 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని ఆయన తెలిపారు. 10వ తరగతి, ఇటర్, అండర్ గ్రాడ్యుయేట్, డిప్లోమా, బిఏ, బికామ్, ఎంఎ, ఎంకామ్, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బిఈ, బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ, హోటల్ మేనేజ్‌మెంట్, డ్రైవర్స్ అర్హత కలిగిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతులకు, దళితులకు పెద్దపీట వేయటం అభినందనీయం
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరిగిరి శ్యాం

ధర్నాచౌక్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 26,831 కోట్లు, దళితబంధు కోసం 17,700 కోట్ల నిధులను కేటాయించటం హర్షనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరిగిరి శ్యాం కొనియాడారు. సోమవారం బడ్జెట్ పై ఆయన ఒక ప్రకటన చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం పేదల కోసం పనిచేసే ప్రభుత్వమని ఈ బడ్జెట్‌తో మరోసారి ఋజువుచేసుకుందని అన్నారు.

విద్యారంగానికి సంతృప్తి నివ్వని బడ్జెట్
టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటియింపులు సంతృప్తి కరంగా లేవని టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి అభిప్రాయం వ్యక్తం చేశారు. బడ్జెట్ పై వారు ఒక ప్రకటన చేస్తూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయటానికి 19,93 కోట్లు ఏమాత్రం సరిపోవని అన్నారు. ఇంగ్లీష్ మీడియం కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, మౌళిక వసతుల కల్పన కోసం కేటాయింపులు లేవని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి సంబంధించి కానీ, నూతన జిల్లాలకు డీఈఓలు, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టుల కేటాయింపు గురించి ప్రస్తావన లేదని నిరాశ వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కనీసం 20 శాతం విద్యకు కేటాయించాలని వారు కోరారు. అదే విధంగా కేటాయించిన బడ్జెట్ మొత్తం ఖర్చు చేయటం లేదని, దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.

ప్రజాసంక్షేమానికి గీటురాయి రాష్ట్ర ఆర్థిక బడ్జెట్
తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

నాంపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే పరమావధి, ధ్యేయం, గీటురాయిగా ప్రతి ఇంటికి సంక్షేమం... ప్రతీ ముఖంలో సంతోషం.. నినాదాన్ని అక్షరసత్యం చేసింది నేడు అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రవేశపెట్టిన 2023-34 రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ అన్న తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సంపద అభివృద్ధితోపాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగు, నైపుణ్యాల అభివృద్ధికి భారీ కేటాయింపులతో ప్రభుత్వానికున్న అంకితభావం ఈ బడ్జెట్ ద్వారా రుజువైందని, బడ్జెట్ రూపకల్పన, నిధుల కేటాయింపలు ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతకు అద్దంపడుతున్నాయని అన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆర్థిక శాస్త్ర పితామహుడు కౌటిల్యుడికున్న రాజనీతిజ్ఞత, భవిష్యత్తు అవసరాలపై నాటి అశోకచక్రవర్తికున్న దూరదృష్టి, ఇంటిని చక్కబెట్టుకునే ఇల్లాలికుండే ఇగురం... ఈ మూడింటి మేలైన కలయికగా బడ్జెట్ ప్రతిపాదనలున్నాయని వకుళాభరణం అభివర్ణించారు. అమలులో ఉన్న అన్ని పథకాలను కొనసాగిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు కేటాయించిన నిధులు మెండుగా ఉన్నాయన్న అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. 45లక్షల కేంద్ర బడ్జెట్‌లో ఓబీసిలకు 2వేల కోట్లు కేటాయిస్తే రాష్ట్రంలో 2,90,396 కోట్ల బడ్జెట్‌లో బీసిలకు 6,299 కోట్లు కేటాయించడం గమనార్హమని కొనియాడారు.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: విద్యారంగానికి 30 శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పిడిఎస్‌యుకు చెందిన ఆనేక మంది విద్యార్థులు చలో అసెంబ్లీ ప్రదర్శన నిర్వహిస్తుండగా పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ముఖ్యంగా రవీంద్రభారతి వైపు నుంచి ఆనేక మంది విద్యార్థులు అసెంబ్లీలోకి వెళ్ళెందుకు ప్రయత్నించారు. అక్కడే భారీ బందోబస్తులతో ఉన్న పోలీసులు విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. పిడిఎస్‌యు రాష్ట్ర కమిటి ఇచ్చిన చలో అసెంబ్లీ ప్రదర్శన పిలుపుమేరకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు విద్యకు బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేష్, ఎస్.వి. శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నిధులు కేవలం ఉపాధ్యాయుల జీతభత్యాలకే సరిపోతున్నాయని ఆరోపించారు. అరెస్టుయిన వారిలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు గౌతమ్, మస్తాన్, శ్రీను వేణురాజ్, విద్యానాథ్, మహేష్, కార్తిక్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న
కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

చార్మినార్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : మైలార్‌దేవ్ పల్లి డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. డివిజన్ ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధార్ కార్డులో పేరు, చిరునామా మార్పులు, చేర్పులుతో పాటు నమోదును కూడ చేయించు కోవచ్చునని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన శాయ శక్తుల కృషి చేస్తున్నానని ఆయన తెలియజేశారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎండు గంజాయిని విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

నిజాంపేట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ట్రేడింగ్ బిజినెస్‌లో నష్టపోయి చేసిన అప్పులు తీర్చడానికి ఎండు గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండు గంజాయిని అక్రమంగా విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో బాచుపల్లిలోని కేఆర్‌సీఆర్ కాలనీ సమీపంలోని ఓయో రూమ్స్ ఎస్వీ రెసిడెన్సీ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానంగా తిరుగుతున్న కియా కారు నెంబర్ టీఎస్13ఈయూ0707లో సోదాలు చేయగా 41కిలోల ఎండు గంజాయి లభించింది. వీరిని అదుపులోకి తీసుకొని విచారించి చింతల్ మాణిక్యనగర్‌కు చెందిన శివరాత్రి కొమురయ్య కుమారుడు నరేందర్ (29), రాఘవేంద్ర ప్రసాద్, ఆగం విజయ్‌గా పోలీసులు గుర్తించారు. నిందితులు నరేందర్, రాఘవేంద్ర ప్రసాద్‌లు ఇచ్చిన సమాచారం ప్రకారం విశాఖపట్నంకు చెందిన రాజేష్ వద్ద ఎండు గంజాయిని తక్కువ ధరకు విక్రయించి నగరంలోని వివిధ ప్రాంతాల్లో అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నామని పోలీసులకు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని 41కేజీల ఎండు గంజాయిని, ఒక ఐఫోన్‌ను, కియా కారును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

తల్లి మందలించిందని కుమార్తె ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త: సెల్‌ఫోన్ చూడకూడదని తల్లి మందలించినందుకు మనస్తాపానికి గురై కూతురు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పేట్‌బషీరాబాద్ ఎస్సై రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. దూలపల్లి ప్రాంతానికి చెందిన మూర్తి కుమార్తె సాధన(17) ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. ఆదివారం సెలవు కావడంతో సాధన అదేపనిగా ఫోన్‌ను చూస్తుండడం గమనించిన తల్లి ఫోన్‌ను చూడకూడదని మంద లించడంతో మనస్థాపానికి గురైన సాధన బెడ్‌రూంలోకి వెళ్ళి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది. తల్లిదండ్రులు గమనించి వెంటనే కిందికి దింపి సమీపంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

షాపు యజమానిపై దాడి చేసిన నిందితుల అరెస్టు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ఐస్‌క్రీం పార్లర్‌లో ఐస్‌క్రీం తీసుకొని డబ్బులు ఇవ్వకుండా వెళ్తున్న పోకిరీలను డబ్బులు అడిగినందుకు యజమానిని

ప్రజా ఉద్యమ కవి మోహన్ బైరాగికి నంది అవార్డు

నంది అవార్డు అందుకుంటున్న మోహన్ బైరాగి

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా ఉద్యమ కవి రచయిత, జర్నలిస్ట్ మోహన్ బైరాగికి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక నంది అవార్డ్ 2023 ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన చేసిన కృషికి ఈ అవార్డు ప్రకటించినట్లు నిర్వాహకులు ప్రకటించారు. వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు బుల్లెట్ వెంకన్న, పాలాటి రాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆరుణోదయ మిమలక్క, నేర్నాల కిషోర్, మనుకోట ప్రసాద్, మద్దెల సందీప్, యాకుబ్, దరువు అంజన్న చేతులమీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యకారులను, కళాకారులను గౌరవించుకోవడంలో భాగంగా ఈ నంది అవార్డుల కార్యక్రమం నిర్వహించినందుకు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదికకు అభినందనలు తెలిపారు.

న్యాయవాద సంక్షేమ నిధికి 200 కోట్లు కేటాయించాలి

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: న్యాయవాద సంక్షేమానికి రెండు వందల కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సందర్భంగా ఆయన కవాడిగూడలో విలేఖరులతో మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయానికి 26,831 కోట్లు, పంచాయితీరాజ్ శాఖకు 31,426 కోట్లు కేటాయించటం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం తొలి బడ్జెట్‌లోని న్యాయవాద సంక్షేమ ట్రస్ట్‌కు కేటాయించిన వందకోట్ల నిధిపై వచ్చే వడ్డీ ప్రస్తుత పరిస్థితులలో న్యాయవాదుల సంక్షేమానికి సరిపోవటం లేదని అన్నారు. ఇటీవల కాలంలో యువ న్యాయవాదుల సంఖ్య పెరిగిందని, కాబట్టి ముఖ్యమంత్రి స్పందించి న్యాయవాదుల సంక్షేమానికి రెండు వందల కోట్లు కేటాయించాలని కోరారు.

డ్రైనేజీ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి మూన్ కేఫ్ నుంచి నల్లకుంట కూరగాయల మార్కెట్ రోడ్డు మీదుగా జరుగుతున్న డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని నల్లకుంట రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయుడు, నేతలు శ్రీనివాసరావు, బి.వెంకటస్వామిగౌడ్, అశ్విన్, వీరయ్య, స్థానికులు జయంతిరెడ్డి, మల్లయ్య తదితరులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యేలు, జిహెచ్‌ఎంసి సీఈలు సందర్శించి డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించి 15 రోజులు కావస్తున్నా నేటికి అదే విధంగా ఉండడం సిగ్గుచేటన్నారు. ఫలితంగా డ్రైనేజీ సమస్యలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు ఈ విషయాన్ని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎక్కడవేసిన గొంగళి అన్న చందంగా మారిందన్నారు.

మార్కెట్ యార్డు చైర్మన్ హారికను సన్మానించిన జంపనప్రతాప్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్.హారిక, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డిలను సోమవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు దండుగుల యాదగిరి, పెరుక మహేందర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్ సమస్యలపై నివేదిక

జోనల్ కమిషనర్ మమతకు వినతిపత్రం అందజేస్తున్న యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో జనవరి 23వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రజా సమస్యలైన రోడ్లు సరిగ్గా లేకపోవడం, డ్రైనేజి సమస్య, నీటి కొరత, వీధి దీపాలు కొరత, చెత్త ఎక్కడికి అక్కడ నిలువ వుండడం మొదలగు సమస్యలను ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరతూ శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జీ గజ్జల యోగానంద్ జిహెచ్‌ఎంసి కమీషనర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజిత్‌వర్మ, రామరాజు, కేశవరావు, రమేష్, రామకృష్ణ, కమలాకర్, గణేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త: ఉచిత కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని ప్రతి కంటి బాధితుడు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో సోమవారం కంటి వెలుగు ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం గ్రామ గ్రామానికి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేసి ఉచితంగానే కళ్లజోడ్లు, మందులు పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ్డు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజు, కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు డి. ఆంజనేయులు, యు. సునీత, జి. బాస్కర్, స్థానిక నాయకులు మాటూరి రవి, బోడ్డు నాగార్జున, వైద్య సిబ్బంది పద్మ, లీలావతి, లక్ష్మి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ అడ్డాల వద్ద మంచినీరు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి : సిపిఐ నేత శ్రీనివాస్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన లేబర్ అడ్డాల వద్ద మంచినీరు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చాలని సికింద్రాబాద్ సిపిఐ కన్వీనర్ కాంపల్లి శ్రీనివాస్ డామాండ్ చేశారు. అడ్డగుట్టలో భవన నిర్మాణ కారి ్మకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పొట్టకూటి కోసం నగరానికి వలస వచ్చి లేబర్ అడ్డాల వద్ద పని కోసం వేచి ఉన్న భవన నిర్మాణ కార్మికులకు మంచినీరు, టాయిలెట్స్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళా కార్మికులకు టాయిలెట్స్ సౌకర్యాలు లేక పోవడంతో రోగాల భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాకాల యాదగిరి,శ్రీనివాస్, శంకర్, జయరాజు, ఎల్లయ్య, వెంకటేశ్, భాస్కర్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

9న సుద్దాల అశోక్‌తేజకు జీవితసాఫల్య పురస్కారం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో వంశీ ఆర్ట్ థియేటర్, శుభోదయం గ్రూప్ సంయుక్త నిర్వహణలో ప్రముఖ గేయరచయిత, జాతీయకవి డా. సుద్దాల అశోక్‌తేజకు డా. కె.వి.రమణ జాతీయ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేయనున్నట్లు నిర్వాహక సంస్థల అధినేతలు శిరోమణి వంశీరామరాజు, కె.లక్ష్మీప్రసాద్‌లు మీడియాకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి పేరిట ఏర్పాటుచేసిన ఈ పురస్కారాన్ని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ డా. జి.రాధారాణి విశిష్ట అతిథులు ఆర్.నారాయణమూర్తి, డా. బొల్లినేని కృష్ణయ్య, వంశీరామరాజు, రేలంగి నరసింహారావు తదితరులతో కలిసి సుప్రసిద్ధ గేయరచయిత డా. సుద్దాల అశోక్‌తేజను ఘనంగా సత్కరించి డా. కె.వి.రమణ జాతీయ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేస్తారని, సాంస్కృతిక కార్యక్రమంలో ప్రముఖ గాయని ఊటుకూరి భూదేవి నిర్వహణలో సంగీత విభావరి ఉంటుందని రామరాజు, లక్ష్మీప్రసాద్‌లు వివరించారు.

ఆర్టీసీ 40 రూట్ నెంబరు బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఆర్టీసి, పోలీసు అధికారులతో సమావేశమైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: అశోక్‌నగర్ మీదగా నడిచే ఆర్టీసి 40 రూట్ నెంబరు బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అశోక్‌నగర్ సమీప ప్రాంతాలకు చెందిన ప్రజలు స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత అధికారులతో సోమవారం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ మురళీకృష్ణ, ముషీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ కిషన్‌రావు, చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నానూనాయక్ తదితరులతో సమావేశం నిర్వహించారు. 40 రూట్ నెంబరు బస్సు ఇతర ప్రాంతాల మీదుగా దారిమళ్లించడంతో అశోక్‌నగర్ చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

చేతివృత్తిదారులకు నామమాత్రంగా బడ్జెట్ కేటాయింపులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: చేతివృత్తిదారులకు చేయూతనందించాల్సిన కార్పొరేషన్, ఫెడరేషన్‌లకు నామమాత్రంగా బడ్జెట్ కేటాయింపులు చేయడం అన్యాయమని చేతివృత్తిదారుల సమన్వయకమిటీ రాష్ట్ర కన్వీనర్ మేకపోతుల రమణ విమర్శించారు. బీసీ సంక్షేమానికి రూ.6229కోట్లు కేటాయించారని, గతంతో పోలిస్తే రూ.551 కోట్లు పెరిగినట్లు కనిపిస్తోందని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, రీయింబర్స్‌మెంట్ తదితర చదువుల కోసం ఖర్చు చేస్తారనని, వీటిలోనే కార్పొరేషన్, ఫెడరేషన్‌కు నిధులు కేటాయించారని, కాని 'నయాపైసా' విడుదల చేయలేదని, రజకులకు, నాయిబ్రాహ్మణులకు కేటాయించిన విద్యుత్తు సబ్సిడీ కింద తీసుకున్నారని అన్నారు. చేతివృత్తులు చేస్తూ జీవనం గడుపుతున్న వారికి ఉపాధి కల్పించడానికి, వృత్తిఓ అధునీకరణ పద్ధతుల ద్వారా ఆదాయం పెంచే విధంగా కృషి చేయాల్సిన కార్పొరేషన్‌లు, ఫెడరేషన్‌లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం రూ.158.20కోట్లు, ఎంబీసీలకు రూ.300కోట్లు కేటాయించి వృత్తిదారులను నిరాశపరిచిందని, కల్లుగీత, రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, విశ్వబ్రాహ్మణ, పూసల, బట్రాజ్, ఉప్పర, బోయ, కుమ్మరి, మేదర కార్పొరేషన్‌లు, ఫెడరేషన్‌లకు రూ.10వేల కోట్లు కేటాయించాలని, తద్వారా వీరి అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్‌చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ సోదరసమానులు: అమోయ్‌కుమార్

అమోయ్‌కుమార్ సమర్థవంతమైన కలెక్టర్: హరీష్

నూతన కలెక్టర్‌కు స్వాగతం.. బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని ఈవిషయంలో వారు ఏప్రాంతానికి బదిలీపై వెళ్లినా తమకంటూ ఒక గుర్తింపును, మంచి పేరు సంపాధించుకోవాలని ఈవిషయంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై రంగారెడ్డిజిల్లా కలెక్టర్‌గా వెళ్లిన హరీష్ తనకు సోదర సమానులని తాము రంగారెడ్డి జిల్లాలో కలిసి పనిచేశామని మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు స్వాగతం, బదిలీపై వెళ్లిన కలెక్టర్ హరీష్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదిన్నర పాటు విధులు నిర్వహించి మరింత అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చిన ఘనత హరీష్‌కు దక్కుతుందన్నారు. కలెక్టర్ హరీష్ మేడ్చల్ ప్రజలకు అందించిన సేవలను అధికారులు కొనియాడారు. ఈసందర్భంగా బదిలీపై వెళ్లిన కలెక్టర్ హరీష్, నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్‌లను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. పూలమాళలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి కలెక్టర్ హరీష్‌కు వీడ్కోలు పలికారు. కీసరగుట్ట వేదపండితులు కలెక్టర్ అమోయ్‌కుమార్, హరీష్‌లను ఆశ్వీరదించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, ఏనుగు నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ లింగ్యానాయక్, టిజిఓ అధ్యక్షులు, డీసీఓ శ్రీనివాస్‌మూర్తి, ట్రెస్మా జిల్లా అధ్యక్షులు గౌతమ్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, జిల్లాలోని మేయర్లు, మున్సిపల్ కమీషనర్లు, చైర్‌పర్సన్లు, జడ్పీటీసీలు, ఎంపిపిలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్‌లో ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త: మండల పరిధిలోని అవుశాపూర్ గ్రామంలో దాదాపు మూడు కోట్ల రూపాయల విలువ గల పార్కు స్థలం అన్యాక్రాంతం అవుతుందని అట్టి స్థలాన్ని రక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ వార్డు సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలోని న్యూసిటీ వెంచర్‌లోని సర్వేనెంబర్లు 255,261 నుండి 264 వరకు గల పార్కు స్థలం దాదాపు (అరఎకరం) 2400 గజాల స్థలాన్ని కొందరు అక్రమార్కులు అక్రమణకు పాల్పడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు 40 ఎకరాల వెంచర్‌లో ప్రజాప్రయోజానాల అవసరాల కొరకు వెంచర్ నిర్వహకులు అప్పట్లో అర ఎకరం స్థలాన్ని పార్కుకు కేటాయించి వదలి పెట్టగా కోట్ల రూపాయలు విలువ చేసే స్థలం అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి విలువైన పార్కు స్థలం అన్యాక్రాంతం కావడానికి జిల్లా పంచాయతి ఉన్నతాధికారుల ప్రమేయం ఉన్నట్లు గ్రామ ప్రజాప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో విచారణ చేపట్టి పార్కు స్థలాన్ని రక్షించాలని కోరుతూ ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, ధీరావత్ రవినాయక్, నాయకులు పెద్దొళ్ల సాయిలు,మాజీ వార్డు సభ్యుడు కంచర్ల వెంకట్ రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.

ఘట్‌కేసర్‌లో రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డికి ఘట్‌కేసర్‌లో ఘన స్వాగతం పలికారు. హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించడానికి ములుగు జిల్లా మేడారంకు తరలిని రేవంత్‌కు ఘట్‌కేసర్ బైపాస్ రోడ్డులో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో భారీ గజమాళను రేవంత్ రెడ్డికి ధరింప జేశారు. అనంతరం వజ్రేశ్‌యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్‌రెడ్డి వెంట మేడారంకు తరలివెళ్లారు. బీఆర్ఎస్, బిజెపి ఆరాచక పాలనను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి కోట్లాది జనుల ఆరాధ్యదైవం సమ్మక్క-సారలమ్మ ఆశ్వీరాదంతో ములుగు నుంచి రేవత్‌రెడ్డి హాత్‌సే హాత్ జోడో యాత్రను చేపట్టారని పేర్కొన్నారు.

తెలంగాణ బడ్జెట్‌లో బిసిలకు తీరని అన్యాయం

6,229 ఎంత మాత్రం సరిపోవు 20 వేల కోట్లకు పెంచాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

సైఫాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బిసిల సంక్షేమానికి కేవలం 6,229 కోట్లు కేటాయించి తీరని అన్యాయం చేసిందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నిశితంగా విమర్శించారు. రాష్ట్రంలో 52 శాతం ఉన్న బిసిలకు ఈ బడ్జెట్ కేటాయింపు ఏ మూలకు సరిపోదని దీనిని 20 వేల కోట్లకు పెంచాలని సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. మొత్తం రెండు లక్షల 90 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు అతి తక్కువగా బడ్జెట్ కేటాయించడం సమంజసం కాదన్నారు. బడ్జెట్‌లో బిసిలకు కొత్త పథకాలను ప్రవేశపెట్టలేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు పెంచలేదని అలాగే కళాశాల కోర్సులు చదివే విద్యార్థులకు మొత్తం ఫీజుల రీయంబర్స్‌మెంట్ చేస్తామని సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయింపులేదని ఈ విద్యాసంవత్సరం నుంచి కొత్తగా 119 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తామని ఇచ్చిన హామీకి బడ్జెట్ కేటాయించలేదని బిసి కార్పొరేషన్‌లో 12 బిసి కుల ఫెడరేషన్‌లకు పెండింగ్‌లో ఉన్న 5 లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు ఇవ్వడానికి కూడా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, బిసి స్టడీ సర్కిల్స్ కూడా బడ్జెట్ కేటాయించకపోవడం అత్యంత దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల కోసం 4 వేల కోట్లు, ఎంబిసి కార్పొరేషన్‌కు రెండు వేల కోట్లు, 12 బిసి కులాల ఫెడరేషన్‌లకు జనాభ నిష్పత్తిలో రెండు వేల కోట్లు, ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కోర్సులు చదివే బిసి విద్యార్థులకు మొత్తం ఫీజుల పథకాన్ని పునరుద్ధరించాలని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని అలాగే ఇతర డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని కుల సంఘాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.

అన్నమయ్య కీర్తనలు అజరామరం : డా. సముద్రాల వేణుగోపాలాచారి

సత్కారం పొందిన కళాకారులతో వేణుగోపాలాచారి, దైవజ్ఞశర్మ, రాజు

నాంపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : పదకవితా పితామహుడు, తెలుగు సాహితీ చరిత్రలో మొదటి వాగ్గేయకారుడు అన్నమయ్య గొప్ప వైష్ణవ భక్తుడని, ఆయన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి, అహోబిల నరసింహస్వామి ఇతర వైష్ణవ దేవతలను కీర్తిస్తూ రచించిన 32వేలకుపైగా కీర్తనలు అజరామరం అని తెలంగాణ ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. సద్గురు శ్రీ త్యాగరాజ 176వ ఆరాధనోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో రామానుజ కళా సాంస్కృతిక నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు ఎన్.అనిల్ కుమారాచార్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేణుగోపాలాచారి విశిష్ట అతిథులు ఎం.రాజు, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి త్యాగరాజ ఆరాధనోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగిస్తూ తెలుగుజాతికి ప్రాతఃస్మరణీయుడు త్యాగరాజస్వామి భక్తితత్పరతను ప్రస్తుతించారని తెలిపారు. సభకుముందు సంగీత విద్యాంసులు కౌశిక్ కళ్యాణ్, చంద్రశేఖర్, కాంతిస్వరూప్, పి.వి.సుబ్బారావు, కె.శ్రీనివాస్ ఆలపించిన త్యాగరాజ స్వామి కీర్తనలు ఆహుతులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశాయి. కెఎల్ఎన్.మూరి వయోలిన్, దుర్గాకుమార్ మృదంగంపై వాద్యసహకార మందించి కీర్తనలను మరింత రక్తికట్టించారు. ఈ సందర్భంగా నాట్యవిధుషి సునందజ్యోతి నిర్వహణలో సునంద కూచిపూడి నృత్యాలయ విద్యార్థులు తమ నాట్యప్రదర్శనలతో త్యాగయ్యకు నివాళులర్పించారు. చివరిగా వేణుగోపాలాచారి, దైవజ్ఞశర్మ, రాజుల చేతులమీదుగా కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు.

విశ్వవిద్యాయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

విశ్వవిధ్యాయాల్లో ఖాలీ పోస్టులను భర్తీ చేయాలని దీక్షలో కూర్చున్న ప్రొ.కాశీం, ఇతర ప్రొఫెసర్లు

తార్నాక, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఎన్నో ఏళ్లుగా ఖాలీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఒ..యూ ప్రొఫెర్ కాశీం ఆర్ట్స్ కళాశాల ముందు సోమవారం దీక్ష చేపట్టారు. ఆయనకు మద్దతుగా విధ్యార్థులు, పలువురు ప్రొఫెసర్లు దీక్షలో పాల్గొన్నారు. గవర్నర్, సీఎం కేసీఆర్ విశ్వవిద్యాలయాల్లో ఖాలీ పోస్టులను భర్తీ చేయాలని ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అక్కడే పిల్లలకు ప్రొ. కాసీం పాటాలు చెప్పి నిరసన చేశారు. ఈ సందర్భంగా ప్రొ.కాశీం మాట్లాడుతూ నాన్యమైన విద్యకోసం సీఎం కేసీఆర్, గర్నర్ స్పందించి విశ్వవిధ్యాలయాల్లో ఉన్న ఖాలీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాని తెలియజెప్పేందుకు క్లాస్ రూంలో చెప్పాల్సిన పాఠాలను రోడ్డుపైనే చెప్పడం జరిగిందన్నారు. శాంతియుతంగా తాము దీక్ష చేస్తున్నామని చెప్పారు.సుమారు 1200 పోస్టులు కాళీగా ఉన్నాయని వీటిని బడ్జెట్‌లో భర్తీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. భర్తీకి గవర్నర్ నిర్ణయం తీసుకోవడంలేదని ఫైలు ఆమె వద్దే పెట్టుకున్నారని అయితే మంత్రి మండలిలో ప్రభుత్వ నిర్ణయం తీసుకొనే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది కదా అన్ని ప్రశ్నించారు. వర్సిటీల్లో భోదన, పరిశోధనలు జరుగాలంటే అధ్యాపకులు ఉండాలని పేర్కొన్నారు. ఆయనకు మద్దతుగా విద్యార్థులతో పాటు ప్రొఫెసర్లు మల్లేశం, ప్రొ.మంగునాయక్, ప్రొ.కొర్రెముల శ్రీనివాస్, ప్రొ.చెన్నప్ప, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టలక్ష్మణ్, పీడిఎస్‌యూ విజ్ఞం బన రాష్ట్ర కార్యదర్శి అల్లూరి విజయ్,ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ,నిరుద్యోగ ఫ్రంట్, దళితల సంఘాలు, పీడీఎస్‌యూ సంఘాలు తదితరులు దీక్షలో కూర్చున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

హైదర్షాకోట్‌లోని మాధవీనగర్ కమ్యూనిటీహాల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని మూడవ వార్డు మాధవీ నగర్‌కలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు సెంటర్‌ను కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డితో కలిసి రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ

ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ జోడో యాత్ర ప్రారంభం

ఉప్పల్‌లో హాత్ సే హాత్ జోడో యాత్రలో కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు

ఉప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ జోడో యాత్ర అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బ నరసింహారెడ్డి జెండా ఎగురవేసి ప్రారంభించారు. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఆదేశాలమేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఏ బ్లాక్ పరిధిలో జోడో యాత్ర చేపట్టినట్లు ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ శాంతినగర్ నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో ఇంటింటికివెళుతూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావాలని, దేశ ప్రధాని రాహుల్ గాంధీ కావాలని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉప్పల్ సర్కిల్‌లోని అన్ని డివిజన్ల వీధుగా యాత్ర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, ఎం.డి.తౌపిక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి, బోరంపేట కృష్ణ, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, పి.ప్రకాష్‌రెడ్డి, కొంపల్లి బాలరాజు, ఎం.డి.రఫీక్, పార్టీ నేతలు జలీల్‌పాషా, అమరేశ్వరి, ఎస్సీసెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, యూత్ అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి, అకారపు అరుణ్, బుక్క సురేష్, సుశీల, సంధ్యారాణి, ఉమ, బాలమణి, అనిత, నాగారం వెంకటేష్, పస్తం శ్రీరాములు, బాబురావు, దుర్గం నవీన్, శంకర్, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అరాచక పాలనపై సమర భేరియే హాత్ సే హాత్ జోడో : నర్సింహారెడ్డి, పారిజాత

హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలను ప్రారంభించిన చల్లా నర్సింహారెడ్డి, పారిజాత నర్సింహారెడ్డిలు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలనపై ప్రజలను జాగృతులను చేయడమే హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రల లక్ష్యమని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు అన్నారు. ఎఐసిసి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలను రాష్ట్రంలో విజయవంతం చేయాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేవ భాస్కర్‌రెడ్డి, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్‌ఛైర్మన్ బంగారు బాబు, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్రలు చేస్తూ ప్రజల వద్దకు వెళ్ళారు. కేంద్ర, రాష్ట్ర అవినీతిపాలనలో ఉన్న దేశప్రజలందరూ ఒకే తాటిపైకి రావాలని కోరుతూ వారిని జాగృతులను చేసే ఉద్దేశ్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, చల్లా కవితా బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, అమృతానాయుడు, మౌనిక దర్శన్‌రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనా న్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: కార్పొరేటర్ అరుణ

కంటి పరీక్షలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్‌బిహెచ్ జిఏ-1 కాలనీ పద్మావతి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన అనంతర ం కార్పొరేటర్ మాట్లాడుతూ కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారు 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, ఉమా మహేశ్వర్, నీరజ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి : చెకొలేకార్

ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తున్న చెకొలేకార్

మలక్‌పేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మలక్‌పేట నియోజకవర్గంలోని మూసారాంబాగ్ డివిజన్ సలీంనగర్‌లో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు కరపత్రాన్ని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో నాయకులు యాదిలాల్, మహేష్, సాయిరాం, రక్షిత్, భరత్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

నాందేడ్‌లో బీఆర్ఎస్ మహాసభ విజయవంతం : శ్రీలతశోభన్‌రెడ్డి

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ నాందేడ్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మహాసభ విజయవంతం అవ్వడం శుభపరిణామమని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి తార్నాకలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిదున్నర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందో కేసీఆర్ వివరించారని చెప్పారు. ఉద్యమకారుడినుంచి కేసీఆర్ జాతీయస్థాయిలో రానిస్తూ ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం టీటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ రాజకీయనేత నుంచి రాజనీతిజ్ఞుడుగా దేశంకోసం నిరంతర ప్రయాణం చేస్తారని పేర్కొన్నారు. దేశంలోని రైతులందరు ఏకమైతే కేంద్రంలో కిసాన్ సర్కార్ ఏర్పడుతుందన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75ఏండ్లు కావస్తున్నా కేంద్రం కనీస సౌకర్యాలైన తాగు, సాగునీరు, విధ్యుత్ సౌకర్యం అందించలేకపోతుందని ఆరోపించారు.

రామంతాపూర్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలుప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎఇ రాములు తెలిపారు. రామంతాపూర్ 11 కెవి పాలిటెక్నిక్ ఫీడర్ పరిధిలో ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. రామంతాపూర్ శ్రీనివాసపురం, యాదయ్య హోటల్, కామాక్షిపురం, వెంకట్ రెడ్డినగర్, వెంకట్‌రెడ్డినగర్ బస్టాప్, వివేక్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అదే విధంగా 11 కెవి రాంరెడ్డినగర్ ఫీడర్ పరిధిలోని బాలకృష్ణ నగర్, కెసిఆర్‌నగర్, సాయికృష్ణకాలనీ, కురుమనగర్, శ్రీనగర్‌కాలనీ, శ్రీరామకాలనీ, లక్ష్మికాంతనగర్, రాంరెడ్డి నగర్, వాసవినగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

రాష్ట్ర బడ్జెట్‌తో పేదలకు కన్నీరు : శ్రీవాణి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రబుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలను కన్నీరుకు గురిచేసిందని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ 70 ఎంఎం స్క్రీన్‌లో బ్రహ్మాండమైన భోజనం వీడియోని ప్రసారం చేస్తూ ఎదురుగా కూర్చొని ఉన్న సామాన్య ప్రజలకు సద్దన్నం పెట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ వాళ్ళ బుజం తట్టి బాధపడకు నీకున్నది సద్దన్నమే, కానీ ముందున్న వీడియో చూస్తూ ఆనందపడుతూ తిను అన్నట్టుగా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాలనీలో పార్కు అభివృద్ధి చేయాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి

పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీపురం కాలనీలో పార్కు అభివృద్ధి చేయాలని కాలనీవాసులు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కోరడంతో కార్పొరేటర్ జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ మేనేజర్ మేధాతో కలిసి పార్కును పర్యవేక్షించారు. త్వరలోనే పార్క్ అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి పద్మారెడ్డి, చంద్రయ్య, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సికిందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సురేందర్‌రెడ్డి, జంగయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు : పిడిఎస్‌యు

మలక్‌పేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: స్వరాష్ట్రంలో విద్యా రంగానికి సరిపడ నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని పిడిఎస్‌యు గ్రేటర్ అధ్యక్షుడు మంద నవీన్ పేర్కొన్నారు. పిడిఎస్‌యు ఈస్ట్ జోన్ కార్యవర్గం ఆధ్వర్యంలో మందుల సైదులు అధ్యక్షతన మూసారాంబాగ్ చౌరస్తాలో విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి కనీస బడ్జెట్ కేటాయించలేదని, కేవలం 6.57 శాతం మాత్రమే కేటాయించి మేము విద్య అభివృద్ధికై ఎంతగానో కృషి చేస్తున్నామని చెప్పుకోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శివాజీ, ప్రవీణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ స్టేడియంలో కంపు కొడుతున్న మరుగుదొడ్లు

ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో అధ్వాన్నంగా తయారై కంపుకొడుతున్న మరుగుదొడ్లు దృశ్యం.

ఉప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : గ్రేటర్ పరిధిలో రద్దీ ప్రాంతాల్లో పాదచారుల కోసం జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో కంపుకొడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అవగాహన లోపం కారణంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు దుర్వాసనలతో దుర్గంధంగా మారిపోతున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. వీటిని ప్రైవేటు కాంట్రాక్ట్ సిబ్బంది శుభ్రం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సి ఉంది. అయితే వీటిగురించి అధికారులు పట్టించుకోకపోవడంతో మరుగుదొడ్లు ఉన్న ప్రాంతాల్లో ప్రజలు దుర్వాసనలతో ఇబ్బంది పడుతున్నారు. ఇదేక్రమంలో ఉప్పల్‌మున్సిపల్ స్టేడియంలో కొద్దిరోజులక్రితం మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా వీటిని ఏర్పాటు చేసి వదిలిపెట్టారు. అయితే వీటి నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో ఉదయం, సాయంత్రం స్టేడియంకు వచ్చే వృద్ధులు, మహిళలు, పలువురు వాకర్స్ దురాస్వనతో ఇబ్బంది పడుతున్నారు. స్టేడియంలో కంపుకొడుతున్న మరుగుదొడ్ల గురించి పలుమార్లు అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి రఘురాములు ఆరోపించారు. అధికారులు స్పందించి మరుగుదొడ్లు ఇక్కడి నుంచి తొలగించాలని, దుర్గంధంతో వృద్ధులు అనారోగ్యం భారిన పడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు స్పందించి మరుగుదొడ్లు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

సత్యనగర్‌లో మంచినీటి సమస్య పరిష్కారం : శ్రీవాణి

అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ సత్యనగర్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు సత్యనగర్‌లో జలమండలి మేనేజర్ పల్లె రవీందర్, సూపర్‌వైజర్ కిషన్, పలువురు కాలనీ సంఘం నేతలతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సత్యనగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సత్యనగర్‌లో ఇంటింటికి వెళ్లి తాగునీటి సమస్య పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే కొత్త పైప్‌లైన్లు వేయించి నీటి సమస్య పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సిసి కెమరాల పాత్ర కీలకం: డిసిపి సాయిశ్రీ

సిసి కెమరాలను ప్రారంభిస్తున్న డిసిపి సాయిశ్రీ

సైదాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: నేరాల నియంత్రణలో సిసి కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని పవన్‌పురి కాలనీలో ఎంపి రేవంత్‌రెడ్డి నియోజకవర్గపు నిధుల నుంచి రూ.5లక్షలు, కాలనీ సంక్షేమ సంఘం నిధుల నుంచి రూ.3లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన 19 సిసి కెమరాలను సోమవారం ఏసిపి శ్రీధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సిసి కెమరాల నిఘాతో భద్రత మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, పవన్‌పురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల నర్సింహారెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి యాదయ్య, కోశాధికారి మాధవరెడ్డి, యాదగిరి రెడ్డి, నర్సిరెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని ప్రజా పోరాటాల నేత తాండ్ర కుమార్: ఎంసిపిఐయు

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కామ్రేడ్ పురుషోత్తం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ప్రజా పోరాటాల్లో అలుపెరుగని నేత కామ్రేడ్ తాండ్ర కుమార్ అమరజీవి అని ఎంసిపిఐయు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం అన్నారు. కుర్మల్‌గూడలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద సోమవారం తాండ్ర కుమార్ ప్రథమ వర్ధంతి సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన నిలిచి ఎన్నో ప్రజా ఉద్యమాలుచేసి అవినీతి పాలకులు, దోపిడీదారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించిన తా ండ్ర కుమార్ లేని లోటు పార్టీకి తీర్చలేనిదని విచారం వ్యక్తం చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న కుర్మల్‌గూడలో జరిగే వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు రావుల ఝాన్సీ, బి.సుజాత, ఎం.అరుణ, నాగేంద్రమ్మ, జి.జగదాంబ, బి.భాను ప్రసాద్, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నోటీసులు అందిన వారు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాలి : తహసిల్దార్ వెంకటేశ్వరరావు

వివరాలను వెల్లడిస్తున్న తహసిల్దార్

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : జీవో నెం.59 ద్వార దరఖాస్తు చేసుకున్న ప్రజలు మార్చిలోగా తమకు అందిన నోటీసుప్రకారం డబ్బులను చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మల్కాజిగిరి తహసిల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మల్కాజిగిరి మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ భూముల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి జీఓ నెం.58,59 జీఓ ద్వార రెగ్యులరైజేషన్ స్కీము కింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. గతంలో అవకాశం ఉపయోగించుకోని వారు ఇప్పుడు జీఓ నెం.59 ప్రకారం మళ్లి అశకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల మండల పరిధిలో సుమారు 1400 పైగా 59 కింద దరఖాస్తులు అందడం జరిగిందన్నారు. 734 అప్లికేషన్లలో అర్హులైన232లబ్దిదారులకు నోటిసులివ్వడం జరిగిందన్నారు. అందులో తెలిపిన రుసుమును మార్చి నెల లోపు పూర్తిగా చెల్లించాలని సూచించారు. నోటీసులు అందిన వారు విధిగా డబ్బులు చెల్లించాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ఘనంగా సంత్‌రవి దాస్ జయంతి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన మహనీయుడు,గొప్పకవి సంత్ రవిదాస్‌మహారాజ్ జయంతి మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జెడి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రోడ్డు నిర్మాణానికి రూ.76 లక్షలు మంజూరు : రాధా

రోడ్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : అస్తవ్యస్తంగా మారిన రోడ్డు నిర్మాణానికి తన జిహెచ్ఎంసి నిధుల నుంచి రూ. 76 లక్షలు మంజూరు చేశామని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కెపురం డివిజన్ మార్గదర్శి కాలనీలో రోడ్లు కంకరతేలి గుంతలుగా మారడాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంతలుగా మారిన రోడ్లపై నీరు నిలుస్తుండడంతో నూతన రోడ్ల కోసం రూ.76లక్షలు మంజూరు చేశామన్నారు. కాలనీలో తిరిగి అధికారులకు, కాంట్రాక్టర్లకు చూపించి వెంటనే పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ధీరజ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాములుయాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజల పెన్షన్‌కార్డులు బిఆర్ఎస్ నేతల నివాసాల్లో : కార్పొరేటర్లు

సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్పొరేటర్లు

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ప్రజలకు చెందాల్సిన పెన్షన్‌కార్డులు బిఆర్ఎస్ నేతల నివాసాల్లో ఎలా ఉంటాయని కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంజూరైన పెన్షన్ కార్డులు జిహెచ్ఎంసి కార్యాలయం నుండి మాయం చేసి బిఆర్ఎస్‌నేతల ఇంట్లో దర్శనం ఇవ్వడానికి నిరసిస్తూ మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో హయాత్‌నగర్ సర్కిల్ కార్యాలయం ముందు కార్పొరేటర్లు వంగ మధుసూదన్‌రెడ్డి,రంగా నరసింహాగుప్తా, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ మంజూరైన పెన్షన్‌కార్డులు ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ పలుమార్లు కార్యాలయాలు, అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఇవ్వని పెన్షన్‌కార్డులు ఎక్కడ ఉన్నాయిఅంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యాలయంలో ఉండాల్సిన పెన్షన్ కార్డులెలా మాయమయ్యాయని, ఎక్కడున్నాయని ప్రశ్నించారు. మంజూరైన పెన్షన్‌కార్డులు ఇవ్వాలని లేకుంటే సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

వినూత్న ఆవిష్కరణలతో ప్రతిభను చూపుతున్న జాయ్‌చరణ్

మంత్రి తలసానికి ఆవిష్కరణల కాపీని చూపుతున్న జాయ్‌చరణ్

హయత్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: విద్యార్థి దశ నుంచే విజ్ఞానాన్ని పెంచుకుని నూతన ఆవిష్కరణలు చేయడంద్వారా విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరాలని పశుసంవర్ధక శాఖామాత్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. హయత్‌నగర్‌కు చెందిన బి.జాయ్‌చరణ్‌కు టి-హబ్ ఇన్నోవేషన్ సెంటర్ నుంచి కొత్త ప్రయోగాలు చేయడం కోసం ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా జాయ్‌చరణ్ మంత్రిని కలవగా ఆయన అభినందించారు. కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జాయ్‌చరణ్ చిన్నప్పటి నుంచి వివిధ ప్రయోగాలు చేసేవాడు. ఎలక్ట్రానిక్, మెకానికల్ సబ్జెక్టులలో నైపుణ్యంసాధించి స్క్రాప్‌ను సేకరించి ఎన్నో ఉపయోగకరమైన పరికరాలను తయారు చేశాడు. అతని నైపుణ్యాన్ని గుర్తించిన టి-హబ్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రతినిధులు మరిన్ని ప్రయోగాలు చేయడానికి అతనికి ఆహ్వానం పంపించారు.

జాబ్‌మేళాకు వేలాదిగా రానున్న నిరుద్యోగ యువత : ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : జాబ్‌మేళాకు వేలాది మంది నిరుద్యోగ యువత హాజరవుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. ఈ నెల